ప్రధానమంత్రి పర్యటన విజయవంతం చేద్దాం

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర-నక్కపల్లి : దేశ ప్రధాని నరేంద్ర మోదీ విశాఖపట్నం పర్యటన విజయవంతం చేద్దామని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈనెల 8 తేదీన ప్రధాని విశాఖపట్నం రానున్న నేపథ్యంలో పాయకరావుపేట నియోజకవర్గ కూటమీ నేతలు,అధికారులతో నక్కపల్లి మండలం సారిపల్లపాలెం మంత్రి స్వగృహం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కుతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానమంత్రి మోదీ శంకుస్థాపన చేయరున్నారని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయన్నారు. మూడుసార్లు భారతదేశ ప్రధానీ అయినా ప్రజాధారణ తగ్గని నాయుకులు నరేంద్ర మోదీ అని, మోదీ విశాఖపట్నం రావడం మన అందరి అదృష్టమని చెప్పారు.ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు,డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు వేస్తున్నామన్నారు. గత ఐదు సంవత్సరాలు పాయకరావుపేట నియోజకవర్గంలో ఒక్క కంపెనీ కూడా రాలేదని గుర్తు చేశారు. కనీసం పెండింగ్ లో ఉన్న బిల్లులు కూడా క్లీయర్ చేయలేదన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో బల్క్ డ్రగ్ పార్క్,స్టీల్ ప్లాంట్ రాబోతున్నాయని, బల్క్ డ్రగ్ పార్క్,స్టీల్ ప్లాంట్ రాకతో పెద్దసంఖ్యలో ఉద్యోగ అవకాశాలు రానున్నాయని హోం మంత్రి అనిత తెలిపారు.కార్యక్రమంలో టిడిపి,బీజేపి,జనసేన నేతలు,అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-సబ్బవరం: రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు శాశ్వత పరిష్కారం అవుతాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ బి. చిన్నకృష్ణ అన్నారు. మండలంలోని పైడివాడ, ఇరువాడ రెవెన్యూ గ్రామాలలో సోమవారం జరిగిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై పైడివాడ లో 5 అర్జీలు, ఇరువాడ 15 అర్జీలు అందినట్లు స్థానిక తాసిల్దార్ బి. చిన్నకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలపై వచ్చిన అర్జీలను దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పైడివాడ సర్పంచ్ వద్దాది అప్పలరాజు , ఎంపీటీసీ సీరం అప్పలరాజు, ఇరువాడ సర్పంచ్ బలిరెడ్డి లక్ష్మి కనకరాజు, మాజీ సర్పంచ్ బలిరెడ్డి అప్పారావు, వైస్ సర్పంచ్ బలిరెడ్డి సూర్యప్రసాద్, భూ రీ సర్వే డిటి ఎం.గణపతిరావు, ఆర్ఐ వీరయ్య , సర్వేయర్ ఎల్. అప్పారావు, వెలుగు సర్వేయర్ రాంబాబు, వీఆర్వోలు దేముడుబాబు ,పి.జగన్నాథరావు, విలేజ్ సర్వేర్ రాపర్తి శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములను రక్షించండి!

పెదపూడి రెవెన్యూ సదస్సులో నీటీ సంఘం అధ్యక్షులు తాతారావు దరఖాస్తు

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: మండలంలోని పెదపూడి గ్రామపంచాయతీ పరిధిలో మండల రీ సర్వే డిటి లక్ష్మీ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని ఎటువంటి రెవెన్యూ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే సమస్యను పరిష్కరించి చర్యలు తీసుకుంటామని రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు ఈ రెవెన్యూ సదస్సును వినియోగించుకోవాలని తెలిపారు అనంతరం పెదపూడి గ్రామం నీటి సంఘ అధ్యక్షులు తాతారావు యాదవ్ మాట్లాడుతూ పెదపూడి గ్రామ రెవెన్యూ పరిధిలో దేవాలయ భూములు, గవర్నమెంట్ భూముల, కొండ ప్రాంతాల భూములు ఆక్రమణ జరిగినట్లు పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయని వీటిపై సమగ్ర విచారణ జరిపి సర్వేనెంబర్ 52, 56, 16,95,మరియు ఇతర ప్రభుత్వ భూములు దేవాలయ భూములను రీ సర్వే చేపట్టి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షించాలని దరఖాస్తు సమర్పించారు దీంతో మరో రెండు అర్జీలు రావడం జరిగిందని వీఆర్వో రాము తెలిపారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ జడ్పిటిసి సభ్యులు గోకివాడ కోటేశ్వరరావు గ్రామ సర్పంచ్ వర కృష్ణ నీటి సంఘం డైరెక్టర్ ఉప్పిలి సత్తప్పారావు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కురందాసు అప్పారావు తోపాటు వీఆర్వో రాము సచివాలయ సర్వేయర్ అపర్ణ వీఆర్ఏ కనకారావు తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించండి

విశాలాంధ్ర-నాతవరం: తాండవ నిర్వాహితులమైన మాకు తక్షణమే డి నమోన పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించాలని చమ్మచింత రెవెన్యూ సదస్సులో సోమవారం నాడు మాధవ నగరం గ్రామస్తులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. 365 ఎకరాలకు గాను 2011 సంవత్సరం వరకు 150 పాస్ పుస్తకాలు మంజూరు చేశారని, మిగిలిన సుమారు 200 రైతులకు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని అన్నారు. దేనిపై మాజీ ఎంపి.టి.సి.శివలంక మల్లేశ్వరరావు మాట్లాడుతూ 2011 సంవత్సరం నుండి ప్రజాప్రతినిధులను, అధికారులను పదేపదే మాకు డి- పారం పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని పోరాడుతూనే ఉన్నామని అయితే రెవెన్యూ అధికారులు మీకు 1/70 యాక్ట్ అమలులో ఉందని దాని వలన మంజూరు చేయలేకపోతున్నామని అంటున్నారని తెలిపారు. దీనిపై అధికారులు తక్షణమే స్పందించి మిగిలిన రైతులకు డి పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయవలసిందిగా కోరుతున్నామని అన్నారు.

మోదీ పర్యటనను అడ్డుకోవాలి : సిటూ

విశాలాంధ్ర - పరవాడ; విశాఖలో ఈనెల 8న జరుగనున్న మోదీ పర్యటనను కార్మిక వర్గం అడ్డుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. పరవాడలో సోమవారం సీఐటీయు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడం లేదని ప్రధాని మోదీ స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కాలుష్యకారక పరిశ్రమలతో అల్లాడుతున్న జిల్లా ప్రజలకు నక్కపల్లి బల్క్‌డ్రగ్స్ పరిశ్రమలు స్థాపిస్తే మరింత కాలుష్యనికి బలయ్యే ప్రమాదం ఉందని ఆంధోళన వ్యక్తం చేసారు. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పరిశ్రమలను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. పరిశ్రమలు ఉన్న ప్రాంతాల్లోని ప్రజలకు మంచినీరు, మంచి గాలి దొరకడం లేదన్నారు. కాలుష్య కారకమైన పరిశ్రమలను స్థాపించడం దుర్మార్గమన్నారు. దేవరపల్లిలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ స్థాపించి గిరిజనులను నష్టపరచొద్దని అన్నారు. అచ్యుతాపురంలో ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ స్థాపనలో నష్టపోతున్న నిర్వాసితులకు మత్స్యకారులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ వెనక్కి తీసుకొని కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు. పరిశ్రమ యాజమాన్యాలకు కొమ్ముకాస్తున్న మోదీ చర్యలను సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ముఠా ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వి.రవి, పి.అప్పలరాజు, జి.శ్రీనివాసరావు, బి.రమేష్, ఎం.శ్రీనివాసరావు, వి.దేవా, టి.పైడింనాయుడు, టి. నాయుడు, కె.శివ, ఆర్.సర్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం కూడదు : కలెక్టర్ విజయ్‌కృష్ణన్

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో ప్రజలు వ్యక్తిగత, సామాజిక అంశాలపై 211 అర్జీలను అందజేసారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జిల్లా రెవిన్యూ అధికారి వై ఎస్‌వికెజిఎస్ ఎల్ సత్యనారాయణరావు, గృహనిర్మాణశాఖ ప్రోజెక్టు డైరెక్టరు శ్రీనివాసరావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజలు అందజేసిన అర్జీల సమస్యల గూర్చి సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడి అర్జీల పరిష్కారానికి ఆదేశాలు జారీచేసారు. పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో 211అర్జీలు రాగా అందులో రెవిన్యూ శాఖకు సంబం ధించి 145, పంచాయతీరాజ్ 16, పోలీసుశాఖకు సంబంధించి 6, సర్వేశాఖకు సంబంధించి 6, మునిసిపల్ 4, సివిల్ సప్లయి 4, ఇతర శాఖలకు 30 అర్జీలు వచ్చాయి. పి.జి. ఆర్.ఎస్. అర్జీలపై పరిష్కారంలో నిర్లక్ష్యం వహించ కూడదని కలెక్టరు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

"రియాల్టర్" దౌర్జన్యం

- ఇరిగేషన్ కాలువపై అక్రమ బ్రిడ్జి నిర్మాణం
- డిఈ హెచ్చరికలు బేఖాతర్
- అక్రమ లేఔట్ కు అక్రమ రహదారి

విశాలాంధ్ర-మునగపాక: మండల కేంద్రంలో రియాల్టర్ల బరితెగింపు తారాస్థాయికి చేరుకుంది. ఒకవైపు కన్వర్షన్ లేకుండానే భూమిని చదును చేసి మరోవైపు భారీ స్థాయిలో అక్రమ గ్రావెల్ తరలించి లేఅవుటుగా మార్పు చేసి పంచాయతీ, రెవిన్యూ, మైన్స్ నిబంధనలను అడ్డగోలుగా అతిక్రమించి దౌర్జన్యానికి బరితెగించిన రియాల్టర్ ఇప్పుడు ఆ అక్రమ లేఔట్ కు రహదారి కోసం ఇరిగేషన్ కాలువపై అక్రమంగా బ్రిడ్జి నిర్మిస్తూ... నాదంతా అక్రమమే ఏం చేస్తారో చేయండి చూస్తా అంటూ ప్రభుత్వ శాఖలకే సవాల్ విసురుతున్నట్లు అనిపిస్తున్న రియాల్టర్ వ్యవహార శైలి ఇప్పుడు మండలంలో చర్చకు తావు లేపింది. మొదట నుంచి ఈ అక్రమ లేఔట్‌పై అనేక ఫిర్యాదులు, ఆరోపణలు రావడం అధికారులు వెళ్లడం హెచ్చరించడం, రహదారులను ధ్వంసం చేయడం జరుగుతున్న రియాక్టర్ మాత్రం అవేవీ పట్టించుకోకుండా అధికారులు వెళ్లిన వెంటనే ధ్వంసం చేసిన రోడ్లను యధావిధిగా వెయ్యడం చూస్తే అధికారుల పట్ల ఆ రియాల్టర్ కు ఎంత చిన్నచూపు ఉందో ఇట్టే అర్థమవుతుంది. సోమవారం జల వనరుల శాఖ "డిఈ" సదరు లేఔట్ ను పరిశీలించి ఇరిగేషన్ కాలువపై నిర్మిస్తున్న అక్రమ బ్రిడ్జి నిర్మాణ పనులను నిలుపుదల చేయాలని ఆదేశించిన బేకాతర చేస్తూ నిర్మిస్తున్న వైనంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ లేఔట్ పై జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

విశాఖ డెయిరీ ని కాపాడుకోవాలి : ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర-కే కోటపాడు : ప్రైవేటు డెయిరీలపై పోరాటం చేసి తల్లి లాంటి విజయ విశాఖ డెయిరీ ని కాపాడుకోవాల్సిన బాధ్యత పాడి రైతులపై ఉందని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. సోమవారం మండలంలోని చౌడువాడ లో విశాఖ డెయిరీ పాడి రైతులకు సంక్రాంతి బోనస్ అందించారు. డెయిరీ డైరెక్టర్ సుందరపు గంగాధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ రాష్ట్రంలో పశుసంపద పెరగాలన్నారు. పాడి పశువులతో పాటు కోళ్లు గొర్రెలు అధికంగా పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. నేషనల్ లైవ్ స్టాక్ పథకం ద్వారా 50% రాయితీతో పాటు కేవలం ఐదు శాతం వడ్డీతో రుణాలు ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పశు పెంపక యూనిట్లు పై దృష్టి సారిస్తున్నారని అన్నారు. అలాగే విశాఖ నగరానికి అత్యధికంగా కూరగాయలు సరఫరా కే.కోటపాడు మండలం నుంచే జరుగుతుందని , వీటిని మరింతగా పండించడానికి అవసరమయ్యే వ్యవసాయ పరికరాలు జలసిరి బోర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో విశాఖ డైరీ ఉప చైర్మన్ పిళ్లా రమాకుమారి మాట్లాడుతూ పాడి రైతులు గేదెల పెంపకం చేపడితేనే అధిక ఆదాయం పొందగలరని అన్నారు. గేదెల కొనుగోలుకు, దాణా పరికరాలకు డెయిరీ సహకారం ఉంటుందన్నారు. ఇటీవల కాలంగా ఆవు పాలు సరఫరా ఎక్కువగా ఉండటంతో వెన్న శాతం తగ్గి పెరుగు మజ్జిగ పాలతో తయారు చేసిన స్వీట్లలో నాణ్యత తగ్గుతుందన్నారు. వీటన్నింటినీ రైతులు గమనించి గేదెపాల సరఫరాపై ఆసక్తి చూపించాలన్నారు. అనంతరం కే కోటపాడు దేవరపల్లి వేపాడ ఎల్ కోట కొత్తవలస మండలాల రైతులకు సంక్రాంతి బోనస్ గా ఐదు కోట్ల 62 లక్షల 47 వేల 551 రూపాయలను ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డెయిరీ డైరెక్టర్లు శీరంరెడ్డి సూర్యనారాయణ, కోళ్ల కాటమయ్య , దాడి పవన్ కుమార్ , గేదెల సత్యనారాయణ, శంకర్రావు డెయిరీ మేనేజర్ పాండ్య రాజన్ సర్పంచ్ దాడి ఎరుకనాయుడు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజల పత్రిక విశాలాంధ్ర కృషి అమోఘం : జానకి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-కోటవురట్ల : ప్రజల పత్రిక విశాలాంధ్ర ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా విశాలాంధ్ర దినపత్రిక పనిచేయడం అభినందనీయమని మండల టీడీపీ అధ్యక్షులు జానకి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన విశాలాంధ్ర 2025 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక, కర్షక, రైతు, మహిళ, బడుగు, బలహీనవర్గాల సమస్యలను ప్రజా ప్రతినిధులకు, అధికారులకు తెలియపరచి ప్రజల పక్షాన్ని నిలిచి సమస్య పరిష్కారానికి విశాలాంధ్ర దినపత్రిక చేస్తున్న కృషి అమోఘం అన్నారు. పత్రిక రంగంలో విపరీతమైన పోటీ పెరిగినప్పటికీ విశాలాంధ్ర పత్రిక ప్రజల గొంతుకై ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా పనిచేయడం వలన ప్రజలు నేటికీ ఆదరిస్తున్నారాన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు తిరుమలరావు, కొడవడపూడి ఎంపీటీసీ సూర్యప్రకాష్, జై భారత్ రాష్ట్ర కార్యదర్శి మైలపల్లి త్రిమూర్తులు, కోటవురట్ల తెదేపా గ్రామ సెక్రెటరీ బత్తుల రామకృష్ణ, కైలాసపట్నం గ్రామ తెదేపా అధ్యక్షులు భీముని మాణిక్యాలరావు, పురం రాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ శాఖను ఏర్పాటు చేయాలి

ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక అధ్యక్షుడి వినతి

విశాలాంధ్ర-అనకాపల్లి: జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ భవనమును ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో సిబ్బంది నియమించి నిరుపేదలకు దళితులకు అందుబాటులోకి తీసుకురావాలని ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక జిల్లా అధ్యక్షులు బోని గణేష్ కోరారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ సత్యనారాయణకు వినతి పత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు వారి అభివృద్ధికి రావలసిన నిధులను దారి మళ్ళించారని, దానితో ఐదు సంవత్సరములు దళితులు దళిత వాడలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని వాపోయారు, ప్రత్యేక నూతన జిల్లాగా అనకాపల్లి జిల్లాను ఏర్పాటు చేసి మూడు సంవత్సరాలు కావస్తున్న విశాఖపట్నంలో సుమారుగా అన్ని శాఖలను తరలించిన నేటికీ ఎస్సీ కార్పొరేషన్ డిపార్ట్ మెంట్ తరలించకపోవడం బాధాకరమని అన్నారు, నేడు కూటమి ప్రభుత్వంలో ఎస్సీల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ దళితులు వారి కుటుంబ అభివృద్ధికి ప్రవేశపెట్టిన రుణాలకు దరఖాస్తు చేసుకోవాలన్న పక్కా జిల్లాగా కొనసాగుతున్న విశాఖపట్నం వెళ్లవలసి వస్తుందని, అక్కడకు వెళ్లేసరికి సంబంధం అధికారులు ఉన్నారో లేరో ఉంటే ఎవరో కూడా తెలియని పరిస్థితి నెలకొందని, దూర ప్రాంతాలనుండి వెళ్లి పడికాపులు కాస్తు ఇబ్బందులకు గురవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద దళిత కుటుంబాలు మరియు దళిత నిరుద్యోగుల కొరకు ఏర్పాటు సంక్షేమ పథకాలను అనకాపల్లిలో దరఖాస్తు చేసుకునే విధంగా ఎస్సీ కార్పొరేషన్ భవనమును ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో సిబ్బంది నియమించి అనకాపల్లి పరిధిలో నివసించిన ఎస్సీ వర్గాలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మైలపల్లి పోతురాజు, ఉపాధ్యక్షులు కోనపల్లి సత్యనారాయణ, దళిత నాయకులు యర్రంశెట్టి పాపారావు తదితరులు పాల్గొన్నారు

సిపిఐ ప్రజా ఉద్యమాలకు విరాళాలు ఇచ్చి సహకరించండి

సిపిఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు

విశాలాంధ్ర-గొలుగొండ: ప్రజా సమస్యలు పరిష్కారానికి నిరంతరం పోరాటాలు చేసే ఉద్యమ భారత కమ్యూనిస్టు పార్టీకి విరివిగా విరాళాలు ఇచ్చి సహకరించాలని అనకాపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు అన్నారు. సోమవారం గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏఎల్ పురం గ్రామంలో విరాళాల సేకరణ కార్యక్రమం కొన సాగించారు ఈ సందర్భంగా సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు మాట్లాడుతూ వంద సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ బ్రిటిష్ సామ్రాజ్యంపై ఎదురుదాడి చేసి ఎర్రజెండా నీడలో ఎన్నో ప్రజా సంఘాలు నెలకొల్పి ప్రజా ఉద్యమంలో ఎన్నో ప్రాణ త్యాగాలు చేసి పురుడు పోసుకుందని తెలిపారు. నేటి తరం రాజకీయాలు లక్షల కోట్లు ఖర్చుపెట్టి కుర్చీలు కోసం తహతహలాడుతున్నారు రాష్ట్రంలో కేంద్రంలో. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ప్రజల పక్షాన నిలబడి అరెస్టులుకు భయపడకుండా ప్రజా ఉద్యమాలు చేస్తూనే ఉంటుందన్నారు. ప్రజల గొంతుకై పోరాటాలు కోసం కార్మిక శ్రమ జీవులు, చిరు వ్యాపారస్తులు, సానుభూతిపరులు విరాళాలు అందించి ఉద్యమ పార్టీలకు సహకరించాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సమితి సభ్యులు మేకాసత్యనారాయణ మండల కార్యదర్శి ,మేకాభాస్కరరావు, జి.రాధాకృష్ణ, సత్యనారాయణ, బాబులు, సత్యనారాయణ, చిరంజీవి, అప్పలనాయుడు, సురేష్,ప్రసాద్, సన్యాసిరావు, దొరబాబు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

తోటాడ కూడలికి మహర్దశ : సుందరీకరణకు చర్యలు

విశాలాంధ్ర-మునగపాక: మండలంలోని మేజర్ పంచాయతీగా పిలవబడే తోటాడ జంక్షన్ ను ఆధునీకరించేందుకు చర్యలు చేపట్టారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక స్థానిక శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ గారు ఈ కూడలిని అభివృద్ధి చేయాలని సూచిస్తూ నిధులు మంజూరు చేశారు.ఈ క్రమంలో పంచాయతీ పాలకవర్గం,సచివాలయ సిబ్బంది,కూటమి నేతలు స్థానిక సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావుతో కలిసి సర్కిల్ ను పరిశీలించారు.జంక్షన్ కు పూర్వ వైభవం తీసుకొచ్చే క్రమంలో ఎక్కడా అడ్డంకులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యగా అక్కడి దుకాణ యజమానులకు నోటీసులు అందజేశారు.సుమారు ముప్పై గ్రామాల ప్రజలు నిత్యం ఈ జంక్షన్ మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు.అయితే కూడలి కొన్నేళ్లుగా ఎలాంటి అభివృద్ధి చెందకపోవడంతో ఇటీవల గ్రామ పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేకు కూటమి నేతలు ఇక్కడి ఇబ్బంది,అసౌకర్యాన్ని ఆయనకు తెలియజేయడంతో నిధులు మంజూరు చేశారు.పంచాయతీ రికార్డ్ ప్రకారం అక్కడ ఉన్న స్థలంలో ఆక్రమణలు తొలగించే పనిని చేపట్టారు.ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల కూటమి నేతలు దొడ్డి రమేష్,పొలమరశెట్టి మురళి,కర్రి అప్పారావు,ఆళ్ల వెంకటేష్,వార్డు సభ్యులు రాపేటి పరమేష్,బుద్ధ రమేష్ నాయుడు,మళ్ళ రవి,కొత్తలంక త్రినాథ్,కోరిబిల్లి వెంకట చంద్రశేఖర్,నాగల అప్పారావు,పంచాయతీ సెక్రటరీ శ్రీలక్ష్మి,విఆర్ఓ కన్నారావు,సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

7న ఆటో మోటార్స్ సదస్సు



విశాలాంధ్ర-యలమంచిలి: దేశంలో రాష్ట్రంలో ఆటో అండ్ మోటార్ కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని దీనిపై 7వ తేదీన యలమంచిలిలో ఆటో మోటార్ సదస్సు నిర్వహిస్తున్నామని ఆటో మోటార్ యూనియన్ ఏఐటీయూసీ కార్యదర్శి గని శెట్టి ఏసుదాస్ అన్నారు. సోమవారం స్థానిక ఆటో స్టాండ్ వద్ద సదస్సు కరపత్రాన్ని ఆటో కార్మికులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏసుదాస్ మాట్లాడుతూ యలమంచిలి డివిజన్లోని ఆటోమోటార్ కార్మికులు ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నామని కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని కార్మికులు వ్యతిరేక మోటార్ చట్టాన్ని రద్దు చేయాలని అన్నారు. కార్మికులను ఆర్థికంగా ఆదుకోవాలని తదితర సమస్యలపై, ఆ మోటారు చట్టాలు పోలీసు నిబంధనలు తదితర అంశాలపై స్థానిక పోలీస్ అధికారులతో పాటు రాష్ట్ర ఆటో యూనియన్ నాయకులు ఈ సదస్సులో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సదస్సు మంగళవారం ఉదయం 10 గంటలకు యలమంచిలి పెన్ జరవు వద్ద జరుగుతుందని, ఈ కార్యక్రమానికి యలమంచిలి పరిసర ప్రాంతాల్లోని ఆటో మోటారు కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆటో యూనియన్ అధ్యక్షులు అల్లిమల్ నాగు, యూనియన్ నాయకులు భాషా, విశ్వనాథం, నగిరెడ్డి శివ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికీ పింఛన్లు ఇవ్వాలి



విశాలాంధ్ర-చీడికాడ : అర్హులైన వారికి పింఛన్ లు ఇవ్వాలని మండల వైసీపీ కన్వీనర్ గొల్లవిల్లి రాజు బాబు కోరారు చీడికాడ మండల పరిషత్ ఆవరణలో అర్హులైన వారికి పింఛన్లు ఇవ్వాలని వైసిపి ఆధ్వర్యంలో సోమవారం ధర్నా కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వితంతులకు వృద్యాప్య పింఛన్లు ఒకటి ఇవ్వలేదన్నారు మోసపూరిత హామీలు కూటమి ప్రభుత్వ అధికారం లోకి వచ్చిందన్నారు పేదలకు పింఛన్లు మంజూరు చేయక ఇబ్బందులుకు గురవుతున్నారు అన్నారు వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించి అర్హులైన వారందరికీ మందు చేయాలని ఆయన కోరారు అనంతరం వైసిపి నాయకులుతో 150 మంది లబ్ధిదారులు ఎంపీడీవో హేమ సుందర్ కు వినతి పత్రం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కురచా జయమ్మ సిడిపి చైర్మన్ సుంకర శ్రీనివాసరావు చీడికాడ గ్రామ వైసీపీ కన్వీనర్ పరవాడ మహేష్ వైసిపి నాయకులు పరవాడ రామారావు ప్రసాదు దరిమి శెట్టి కొండబాబు షేక్ సూర్యనారాయణ చుక్క అప్పలనాయుడు గొల్లవిల్లి స్వామి నాయుడు వైసిపి చెందిన సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెదముషిడివాడలో గ్రావెల్ తవ్వకాలకు అడ్డుకట్టేది?

- ఇష్టారాజ్యంగా గ్రావెల్ అక్రమ తరలింపు
- పట్టించుకోని రెవెన్యూ, మైనింగ్ అధికారులు

విశాలాంధ్ర-పరవాడ: పరవాడ మండలం పెదముషిడివాడలో గ్రావెల్ దందాకు అడ్డుకట్ట పడటం లేదు. కళ్లముందే కొండలు కరిగిపోతున్నా..అధికార యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో అక్రమార్కుల పని మూడు మట్టి లారీలు ఆరు గ్రావెల్ లారీలుగా సాగిపోతోంది. తద్వారా రూ. కోట్లలో పోగేసుకుంటున్నారు. సర్వేనెంబర్ 408, 409, 367లలో గ్రావెల్ దందా ఎక్కువగా జరుగుతోంది. ఈ పంచాయితీలో కొండలు, గుట్టలు ఎక్కువగా ఉండటం అక్రమార్కులందరికీ పండగలా మారింది. మరోవైపు ల్యాండ్ పూలింగ్ ప్రాంతం కూడా బాగా కలిసొచ్చింది. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రారంభమైన ఈ గ్రావెల్ అక్రమ దందా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడు మాసాలవుతున్నా ఇంకా కొనసాగుతూనే ఉంది. అయిన్నప్పటికీ ఈ వైసీపీ బ్యాచ్ అక్రమ దందాపై కూటమి నేతలెవరూ అసలు స్పందించనే లేదు. అక్రమార్కులు వీరికి కాసుల ఎర వేసి తమ పని కానిచ్చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నారు. ప్రస్తుతం గ్రావెల్ ఖరీదు దూరాన్ని బట్టి రూ. రూ2 వేల నుంచి రూ.6వేల వరకు ఉంది. ఇందులో మూడు యూనిట్ల లారీ అయితే రూ.2 వేల నుంచి రూ.3వేల వరకు, అదే ఆరు యూనిట్ల లారీ (భారత్‌బెంజ్) అయితే రూ.5 వేల నుంచి రూ.6వేల వరకూ ఉంది. ప్రస్తుతం ఇక్కడ భూ కబ్జాలు, అక్రమ లే అవుట్లు విచ్చల విడిగా జరుగుతున్నాయి. అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్‌ను గెడ్డలు, వాగులు, చెరువులు పూడ్చేందుకు ఉపయోగిస్తున్నారు. దీనికి తోడు ఇళ్లతోపాటు, భవనాలు, సముదాయాల నిర్మాణాలు జోరుగా సాగుతుండటం, గ్రామాల్లో రహదారుల పనులు భారీగా జరుగుతుండటంతో గ్రావెల్ కి డిమాండ్ ఏర్పడింది. ప్రధానంగా లే అవుట్ల నిర్మాణాల్లో గ్రావెల్ అవసరం తప్పనిసరి. ఆ మేరకు అవసరమైన గ్రావెల్‌ను దొడ్డిదారిన తరలించేస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ భూముల కబ్జాలకే ఎక్కువగా గ్రావెల్ ను తరలిస్తున్నారు. నిత్యం ఈ గ్రావెల్ దోపిడీ సాగుతున్నా అధికార యంత్రాంగానికి ఏమాత్రం పట్టడంలేదు. మైనింగ్ అధికారులు ఒకటి రెండు సార్లు వీటిని పట్టుకుని కేసులు నమోదు చేసినా మిగిలిన శాఖల అధికారులు నిర్లక్ష్యంగానే ఉన్నారు. భారీ ఎత్తున గ్రావెల్ తవ్వకాలు జరిగాయి. ఇంకా జరుగుతూనే ఉన్నాయి. వీటిని పునాదుల నిర్మాణాలకు ప్రభుత్వ భూముల ఆక్రమణలకు వినియోగిస్తున్నారు. గ్రావెల్ అక్రమ దందాపై విమర్శలు వచ్చినా గ్రామ, మండలస్థాయి అధికారులెవరూ నోరు మెదపడం లేదు. ఎన్నికల ముందు చేసిన ఊక దంపుడు ఉపన్యాసాలు కూడా నేటి కూటమి నాయకుల్లో ఏమాత్రం కనిపించలేదు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి అక్రమ గ్రావెల్ దందాకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

ధర్మవరంలో ఉచిత వైద్య శిబిరం



విశాలాంధ్ర-యస్.రాయవరం: ధర్మవరం అగ్రహారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని గ్రామంలోని అచ్యుత్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాగర్ దుర్గ హాస్పిటల్ మరియు హైమా నేత్రాలయ సహకారంతో వైద్య పరీక్షలు నిర్వహించారు. 180మందికి పరీక్షలు నిర్వహిం చగా కంటి పరీక్షలు సంబంధించి 36 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు సియ్యాదుల అచ్యుత్‌కుమార్, వైద్యులు బి. కృపా సాహిత్య వి. శ్రీ రమ్య, షేక్ ఫాతిమా బేగం, హైమ హాస్పిటల్ పిఆర్ఓ రవి, జనసేన సీనియర్ నాయకులు సేనాపతి బాబురావు మాస్టారు, ఉప సర్పంచ్ కలిగట్ల మాణిక్యం, స్థానిక నాయకులు బండి నాగేశ్వరరావు, పినపాత్రుని గణేష్, సారిపల్లి అశోక్, దమ్ము రాజు, ఆకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 2
అనకాపల్లి
మంగళవారం 7, జనవరి 2025

అంగరంగ వైభవంగా జరిగిన పూలంగిసేవ

విశాలాంధ్ర -బొబ్బిలి : శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో సోమవారం బొబ్బిలి రాజవంశీయుల ఆధ్వర్యంలో నిర్వహించిన పూలంగి సేవ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్. కే.కే.రంగారావు(బేబీ నాయన) దగ్గరుండి పర్యవేక్షించారు. బెంగుళూరు, చెన్నై, కడియపులంక తదితర ప్రాంతాల నుంచి తెప్పించిన 11.5 టన్నుల (దాదాపు 60 రకాలు) పూలను తెప్పించారు. వీటిలో 10 టన్నుల పూలను అలంకరణకు పూలంగి సేవకు ఉపయోగించారు.. మిగతా పూలను రేపు జరుపనున్న పుష్పయాగానికి ఉపయోగించనున్నట్లు ఎమ్మెల్యే బేబీనాయన తెలిపారు. బొబ్బిలి రాజుల ఆహ్వానం మేరకు పూలంగి సేవలో" విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు , చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు, ఎమ్మెల్సీ రఘురాజు , కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అలాగే, సాయంత్రం సేవలో గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి , బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు పాల్గొన్నారు..

బల్క్ డ్రగ్స్ వద్దే వద్దు...!

నిర్వాసితులు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలం లో వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో భాగంగా రాజయ్య పేట ప్రాంతంలో ఏర్పాటు తలపెట్టిన బల్క్ డ్రగ్స్ వద్దే వద్దు అని నిర్వాసితులు నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి, ఆందోళన నిర్వహించారు.అనంతరం తహశీల్దార్ గారు కి వినతి పత్రం అందజేశారు ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ పర్యావరణానికి, ప్రజలు ఆరోగ్యాలు, ప్రాణాలకు నష్టం కలిగించే బల్క్ డ్రగ్స్

కంపెనీలు ఇక్కడ ఏర్పాటు చేయవద్దని జనవరి ఎనిమిదవ తేదీన ప్రధాన మంత్రి విశాఖపట్నంలో చేపట్టే వర్చువల్ శంకుస్థాపన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయని, వేల మందికి ఉద్యోగాలు వస్తాయని ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని పెద్ద ఎత్తున గ్లోబల్ ప్రచారం చేస్తుంది ఇది అంతా ఒట్టి మాటలు. కాకులను కొట్టి గెద్దలకు పెట్టినట్లు పేద రైతులు భూములు కార్పోరేట్ కంపెనీలకు కారు చౌకగా అప్పగించడం మే అవుతుంది దీనినే ప్రభుత్వం అభివృద్ధి అంటుంది, ఇరవై వేల ఉద్యోగాలు వస్తాయని అంటున్నారు, ప్రస్తుతం భూములు సేకరింరిస్తున్న గ్రామాలలో రైతులు, కూలీలు, దళితులు,చేతివృత్తిదారులు, మత్స్యకారులు ముప్పై ఐదు వేల మంది ప్రజలు జీవిస్తున్నారు, స్థానికేతరులకు ఇరవై వేల మందికి ఉద్యోగాలు పేరు చెప్పి ముప్పై ఐదు వేల మంది నిర్వాసితులకు ఉపాధి లేకుండా చేసి వారి పొట్ట కొడుతున్నారు ఇది ఎలా అభివృద్ధి అవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఇల్లు లు కోల్పోతున్న వారికి 25 లక్షలు, ఉపాధి కోల్పోయి ఇక్కడ ఏర్పాటు చేయబోయే కంపెనీల యొక్క ప్రభావానికి గురయ్యే వారికి 15 లక్షలు ప్యాకేజీలు చెల్లించాలి, నిర్వాసితులు కోరుకున్న చోట పునరావాసం మెరుగైన సౌకర్యాలు కల్పించాలి, సాగు భూములకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలి, డి ఫారం ,సాగు భూముల్లో ఉన్న చెట్లకు నష్ట పరిహారం చెల్లించాలి రాజయ్య పేట, బోయపాడు, అమలాపురం మత్స్యకార సొసైటీ భూములకు నష్ట పరిహారం చెల్లించాలి, చందనాడ దళితుల డీఫారం భూములకు, గుల్లబట్టిల భూములకు నష్ట పరిహారం చెల్లించాలి పూర్తిస్థాయిలో నిర్వాసితులకు ప్రతి సెంటుకు ప్రతి చెట్టుకు నష్టపరిహారం చెల్లించాలి,ప్రతీ నిర్వాసితుకు ప్యాకేజీ చెల్లించాలని అప్పటి వరకు ఎటువంటి శంకుస్థాపనలు, పనులు చేపట్ట వద్దని కోరారు,ఈ నెల ఎనిమిదో తేదీన ప్రధాన మంత్రి గారు బల్క్ డ్రగ్స్ శంకుస్థాపన విరమించుకోకపోతే అడ్డు కుని తీరుతామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు వీసం రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, చందనాడ ఎం పిటిసీ గంటా తిరుపతిరావు,చందనాడ సర్పంచ్ తళ్ళ రోహిణి భార్గవ్,సూరకాసుల గోవిందు, సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, నాయకులు ఎం.మహేష్ బాబు,రావి అప్పారావు,పద్మ, గోసల సోమేశ్వ రరావు, కాలే భూలోక తదితరులు పాల్గొన్నారు, నక్కపల్లి ఎస్ ఐ సన్నిబాబు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

పిఆర్‌టియు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని నంగినారపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్‌టియు సబ్బవరం మండల అధ్యక్షుడు అప్పలనాయుడు ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేసి, డైరీలు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు మండలాధికారులకు, విద్యార్థులకు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల క్షేత్రస్థాయిలో అభివృద్ధి జరగాలని, క్రింది స్థాయి విద్యార్థులను అత్యున్నత స్థాయికి ఎదిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. అంతేకాకుండా పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచే విధంగా ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పోకూరి శ్రీనివాసరావు, పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి భాస్కరరావు, ఉపాధ్యాయులు పైల దేముడు, బొడ్డు అర్జున్, సూర్య ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

వారపు సంతలో దుకాణదారులకు నోటీసులు

ఎస్సై వై తారకేశ్వరరావు, కార్యదర్శి కొరుప్రోలు శ్రీనివాసు

విశాలాంధ్ర-గొలుగొండ : ఏజెన్సీ ప్రాంతానికి ముఖ ద్వారం అయినా గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏ ఎల్ పురం గ్రామంలో ప్రధాన రహదారిపై దుకాణాలను ఏర్పాటు చేయడం తో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ఎస్సై వై తార్కేశ్వరరావు సర్పంచ్ లోచల సుజాత పంచాయతీ కార్యదర్శి కురుప్రోలు శ్రీనివాసు తెలిపారు. సోమవారం వారపు సంత కావడంతో దుకాణదారులు ప్రధాన రోడ్లపై దుకాణాలను ఏర్పాటు చేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ ధరించి ప్రయాణాలు కొనసాగించాలని ఆయన సూచించారు అలాగే ఆటో డ్రైవర్లు సర్వీసుల కోసం ప్రయాణికులను ఎక్కించుకునేందుకు ఆటోలను సంతల్లో ఇష్టానుసారంగా నడపకుండా ఉండాలని అలా కాకుంటే ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

గొల్లలపాలెంలో ఆక్రమణకు గురవుతున్న గెడ్డవాగు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని గొల్లలపాలెం రెవెన్యూ పరిధిలో గల సర్వే నంబర్ 120 పోరంబోకు గెడ్డవాగు ఆక్రమణకు గురవుతుంది. ఈ మేరకు పలువురు గ్రామస్తులు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు, మండల తాసిల్దార్ కు, ఇరిగేషన్ ఎ. ఈ కి ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సర్వే నెంబర్ 120 లో 10 ఎకరాల 63 సెంట్లు పోరంబోకు గెడ్డ వాగు ఉంది. ఇటీవల గ్రామానికి చెందిన కొంతమంది పెత్తందారులు ఆక్రమణ చేసి వాగును పూడ్చాడానికి పనులు చేస్తున్నారు. ఇటీవల వాగులోని తుప్పలను తొలగించి శుభ్రం చేశారు.గతంలో జాగృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నాబార్డు నిధులతో వాగులో ఉన్న బంద ను అభివృద్ధి చేసారని గ్రామస్తులు అంటున్నారు.అయితే ఈ వాగు నుండి వర్షాకాలంలో బొబ్బిలి చెరువుకు,రాజు చెరువుకు నీరు ప్రవహిస్తుంది. ఈ నీరు దానిని ఆనుకొని ఉన్న పంట పొలాలకు,వ్యవసాయానికి సాగునీరు గాను ,పశువులకు, త్రాగునీరు గాను ఉపయోగపడుతుందని గ్రామస్తులు తెలిపారు.అయితే పెత్తందారులు వాగు పోరంబోకుని కప్పి వేసి సాగు చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసి తుప్పల తొలగించారు.దీంతో చుట్టుపక్కల ఉన్న రైతులు తమకు సాగునీరు అందకపోతే వ్యవసాయం పంట నష్టం జరుగుతుందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై రెవిన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు తక్షణమే స్పందించి సర్వే నెంబర్ 120 లో సరిహద్దులు గుర్తించి ప్రభుత్వం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నారు.